# వార్తలు@

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఫిబ్రవరి 2020

LVPEI

So that all may see

## కార్యక్రమాలు, అతిథులు & వార్తలు

భువనేశ్వర్ ప్రాంగణంలో 15వ స్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒక కార్యక్రమాల శృంఖలలు నిర్వహించబడ్డాయి:




ఒడిషా మైనింగ్ కార్పోరేషన్ (ఓఎంసి) సహకారంతో ఒక సంచార నేత్ర రోగనిర్ధారణ వాన్ ను ఒడిషా గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ నవీన్ పట్నాయక్ జెండా ఊపి ప్రారంభించారు.



వెన్ గివింగ్ ఫౌండేషన్ మరియు విజన్ ఫర్ మిషన్ మద్ధతుతో అనుబంధ నేత్ర సిబ్బందికి ఒక నివాస సేవ 'వెన్ గివింగ్ ఫౌండేషన్ హాల్ ఆఫ్ రెసిడెన్స్' ప్రారంభించబడింది.



పదవ బిజయానంద పట్నాయక్ స్మారక ఉపన్యాసాన్ని భువనేశ్వర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డా గీతాంజలి బట్మనబనె వెలువరించారు.







'పిల్లలలో మెరుగైన ఆరోగ్యం, మెరుగైన కంటిచూపు' అంశంగా నిర్వహించిన ఒక కారణ సంబంధిత సైక్లింగ్ కార్యక్రమం మైసైక్లొథాన్‌లో 450కు పైగా సైక్లిస్టులు పాల్గొన్నారు. భారత పూర్వ హాకీ కాప్టెన్ పద్మశ్రీ దిలీప్ తిర్కే; నటుడు–రాజకీయవేత్త సిద్ధాంత్ మొహాపాత్ర; పోలీస్ కమీషనర్ డా సుధాంశు సారంగి; డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ కె ఆర్ వాసుదేవన్ మరియు మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ జనరల్ (సిఎస్ఆర్) బి శ్రీరాం; మరియు నటి అర్చిత సాహు ఈ కార్యక్రమ గౌరవ అతిథులు

3వ వార్షిక క్రొవ్విడి కుటుంబ ఎండోమెంట్ ఉపన్యాసాన్ని స్ట్రాటజీ కన్సల్టెంట్ డా బి కిన్నెర మూర్తి వెలువరించారు.





6వ ఎల్విపిఇఐ ఆప్టోమెట్రిస్టుల పూర్వ విద్యార్థుల (ఎఎల్ఓ) వార్షిక సమావేశం 'కాన్వర్జ్ 2020'లో ఎల్విపిఇఐ ఆప్టోమెట్రిస్టులు, విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు మరియు దేశమంతటినుంచీ వచ్చిన ఆప్టోమెట్రిస్టులతో సహా 325+ మంది పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు మరియు ఆశా సిబ్బందికి పిల్లలకు వార్షిక కంటిపరీక్ష చేయడం ప్రాధాన్యతపట్ల చేతనవంతం చేయడానికి విజన్ టెక్నీషియన్లు 'పల్స్ పోలియో కార్యక్రమం'లో పాల్గొన్నారు.





సంగీత కచేరీలను నిర్వహించే బృందం 'ఎస్ఓటిఎ – స్టేట్ ఆఫ్ ఆర్ట్' తమ ఔట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా దృష్టి సమస్యలున్న వారికి ఒక సంగీత ప్రదర్శన నిర్వహించారు.

## నేత్రనిధిలో చరిత్ర సృష్టి

1989లో స్థాపించిననాటి నుంచి ఎల్విపిఇఐ వ్యవస్థద్వారా 1,00,000 కంటే అధిక దాతల కార్నియాల సేకరణ, మరిన్ని వివరాలను www.lvpei.org లో చదవండి.



## పురస్కారాలు మరియు గౌరవాలు

డా మొహమ్మద్ జావేద్ అలీ: బ్రిటిష్ మరియు యూరోపియన్ సొసైటీస్ ఆఫ్ ఆప్తాల్మిక్ ప్లాస్టిక్స్ అండ్ రికన్‌స్ట్రక్టివ్ సర్జరీ అధికారిక పత్రిక 'ఆర్బిట్' సంపాదకవర్గానికి నియమించబడ్డారు.

డా సుభద్రా జలాలీ: ఇంటర్నేషనల్ అకడమిక్ కాన్‌క్లేవ్, అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఆప్తల్మాలజిస్ట్స్ ఆఫ్ ఇండియా – వెస్ట్ బెంగాల్ స్టేట్ ఛాప్టర్‌లో కీలక ఉపన్యాసాన్ని వెలువరించారు.

డా ఎస్ శివాజీ: యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ అకడమిక్ కౌన్సిల్‌కు నియమించబడ్డారు.

### మొట్టమొదటి పేటెంట్ మంజూరు

శిశువులతో దృష్టి క్షేత్రాలను పరీక్షించడానికి డా ప్రేమ్‌నందిని సత్గుణం ఆధ్వర్యంలోని బృందం రూపొందించిన ఒక పరికరానికి యునైటెడ్ స్టేట్స్ పేటెంట్ అండ్ ట్రేడ్ మార్క్ ఆఫీస్ నుంచి ఎల్విపిఇఐ తన మొట్టమొదటి పేటెంట్ పొందింది.




### పర్యటన పురస్కారాలు

పూసం నాయక్ (పీహెచ్ డీ విద్యార్థి) అసోసియేషన్ ఫర్ రిసెర్చ్ ఇన్ విజన్ అండ్ ఆప్తల్మాలజీ సమావేశంలో పాల్గొనడానికి 'డెవలపింగ్ కంట్రీ ఐ రిసెర్చర్ ట్రావెల్ ఫెల్లో'గా ఎంపికయ్యారు.

డా వివేక్ సింగ్ మరియు ఆయన పీహెచ్ డీ విద్యార్థి అభినవ్ రెడ్డి కెథిరి 'ది గోర్డన్ రిసెర్చ్ కాన్ఫరెన్స్ ఆన్ కార్నియా అండ్ ఆక్యులర్ సర్ఫేస్ బయాలజీ అండ్ పాథాలజీ'లో పాల్గొనడానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ పర్యటన పురస్కారాన్ని అందుకున్నారు. అభినవ్ 'కార్ల్ స్టార్మ్ ఇంటర్నేషనల్ డైవర్సిటీ' పర్యటన పురస్కారాన్ని కూడా అందుకున్నారు.

## ప్రారంభోత్సవాలు




సిద్ధిపేటలో 20వ ద్వితీయశ్రేణి కేంద్రం 'కృష్ణ సింధూర ఐ సెంటర్' తెలంగాణా ప్రభుత్వ ఆర్థికశాఖా మంత్రి శ్రీ టి హరీష్ రావు మరియు పార్లమెంటు సభ్యులు (మెదక్) శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డిచే ప్రారంభించబడింది. కేంద్రానికి మద్దతును హెటెరో ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ బి పార్థసారథి రెడ్డి ఇచ్చారు.

## వార్షికోత్సవాలు



15 దృష్టి కేంద్రాలు, 2 ద్వితీయశ్రేణి కేంద్రాలు, భుబనేశ్వర్‌లోని తృతీయశ్రేణి కేంద్రం మరియు విజయవాడలోని డేవిడ్ బ్రౌన్ పిల్లల నేత్ర సంరక్షణా కేంద్రం తమ వార్షికోత్సవాలను జరుపుకున్నాయి.

## పరిశోధనా దృష్టి

ఫిబ్రిన్ గ్లూ (ఒక జీవకణజాల జిగురు) ఉపయోగించి డా ముదిత్ త్యాగి రెటీనా వేర్పాటుకు (ఆర్ డి) ఒక సరికొత్త శస్త్రచికిత్సా పద్ధతిని ప్రవేశపెట్టారు.




సిలికాన్ నూనె లేదా గాస్ టాంపొనాడే ఉపయోగించే సాంప్రదాయ చికిత్సతో పోలిస్తే ఈ పద్ధతి ప్రయోజనాలు:

- త్వరిత దృష్టి పునరుద్ధరణ
- సాంప్రదాయకంగా రోగులు దాదాపు 2 వారాలపాటు తల క్రిందికిపెట్టే/బోర్ల పడుకునే స్థితిలో ఉండవలసి వచ్చేది; శస్త్రచికిత్స అనంతర స్థితి అవసరాన్ని ఈ పద్ధతి తొలగిస్తుంది.
- ప్రయాణ పరిమితులు ఉండవు
- గ్లకోమా, శుక్లం వంటి అనంతర జటిలతల సంభావన నివారిస్తుంది
- సిలికాన్ నూనె లేదా గాస్ టాంపొనాడే తొలగించడానికి రెండవ శస్త్రచికిత్స అవసరం ఉండదు.

విట్రియో-రెటినల్ సొసైటీ ఆఫ్ ఇండియా ఈ ప్రక్రియను '2019 సంవత్సర అత్యుత్తమ ఆవిష్కరణ'గా శ్రేణీకరించింది. (రెటినల్ వేర్పాటు చికిత్సలో మలుపు)

## విద్య: నిరంతర వైద్య విద్య, వర్క్ షాపులు



కంటి ఉపరితల వ్యాధి నిర్వహణలో చాలా ఆసక్తి ఉన్న కార్నియా నిపుణులు మరియు ట్రెయినీలకు నిర్వహించిన ఆక్యులర్ సర్ఫేస్ వర్క్ షాపులో 'డ్రై ఐ', 'స్లెట్' మరియు 'ఎంఎంజి' అంశాలపై ప్రధాన తరగతులుకూడా ఉన్నాయి.



ఎల్విపిఇఐ మరియు సిటీ, యూనివర్సిటీ ఆఫ్ లండన్ నిర్వహించిన ఒక విజన్ సైన్స్ సమిష్టి సింపోజియం విజన్ సైన్సెస్‌లోని వివిధ అంశాలలో జ్ఞానాన్ని పంచుకోవడం మరియు భవిష్యత్ సహకారాలను అన్వేషించడంపై కేంద్రీకరించింది.

మలేషియాలోని యూనివర్సిటీ ఆఫ్ మలయా యూఎం ఐ రిసెర్చ్ సెంటర్లో జరిగిన 'కాంటాక్ట్ లెన్స్ సింపోజియం'లో ఎల్విపిఇఐ-బోస్టన్ సైట్ స్క్లెరల్ లెన్స్ పై ఒక వర్క్‌షాప్ నిర్వహించబడింది.





'జటిలమైన మెల్లకన్ను'పై కేంద్రీకరించిన ఐ ఆన్ ది ఫ్యూచర్ లో దేశమంతటినుంచీ 78కి పైగా పాల్గొన్నారు. అతిథి ఫాకల్టీగా ఎంతోమంది ప్రఖ్యాత దేశ విదేశ పీడియాట్రిక్ ఆప్తల్మాలజిస్టులు వచ్చారు.

ఆస్ట్రేలియాలోని బ్రియన్ హోల్డెన్ విజన్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో ప్రాక్టికల్ ఆప్టికల్ డిస్పెన్సింగ్ కోర్సు 2వ ఎడిషన్‌ను నిర్వహించారు. ఇది ఆప్టోమెట్రిస్టులు తమ పంపిణీ నైపుణ్యాలను పెంచుకోవడంలో సహాయపడటమే కాక వారి ఉపయోక్తలకు 'మెరుగైన రోగి అనుభవం' అందించడాన్ని ఉద్దేశించింది.

### అంతర్గత సామర్థ్యం పెంపు

అతిథి ఉపన్యాసాలు: ప్రొఫెసర్ క్రిస్ హల్, అసోసియేట్ డీన్ ఫర్ రిసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రైజ్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ సిటీ, యూనివర్సిటీ ఆఫ్ లండన్; ప్రొఫెసర్ డేవిడ్ హంటర్, ఆప్తల్మాలజిస్ట్-ఇన్-చీఫ్, బోస్టన్ చిల్డ్రన్ హాస్పిటల్ & ప్రొఫెసర్/వైస్-ఛైర్ ఆఫ్ ఆప్తల్మాలజీ, హార్వర్డ్ మెడికల్ స్కూల్; మరియు డా మాధవి రెడ్డి, టెక్సాస్ నుంచి ప్రాక్టీసింగ్ ఆప్తల్మాలజిస్ట్.

ఐస్టార్ట్ - ఆప్తల్మాలజీ ఫెల్లోస్‌కు ప్రత్యేకతలలో సరైన మార్గంలో పరిచయ శస్త్రచికిత్స శిక్షణ

బయోమెడికల్ మరియు థియేటర్ టెక్నీషియన్లు, నర్సులు మరియు నర్సింగ్ ట్రెయినీలకు నిరంతర వృత్తి అభివృద్ధి శిక్షణ


**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, హైదరాబాద్
టెలిఫోన్ : 91 40 39892020
సిటి సెంటర్: 91 40 39171600/39171601
ఈ-మెయిల్ : info.hyd@lvpei.org

శ్రీ మిథు తుల్సి ఛాన్రాయ్ ప్రాంగణం
పాటియా, భుబనేశ్వర్
టెలిఫోన్: 91 674 3989202
ఈ-మెయిల్: info.bbsr@lvpei.org

జి ఎం ఆర్ వరలక్ష్మి ప్రాంగణం, విశాఖపట్నం
టెలిఫోన్: 91 891 3984555
ఈ-మెయిల్: info.vizag@lvpei.org

కోడే వెంకటాద్రి చౌదరి ప్రాంగణం
తాడిగడప, విజయవాడ
టెలిఫోన్: 91 866 3062020
ఈ-మెయిల్: KVC-appointment@lvpei.org